# త్వరలో ఆయిల్‌ఫాం ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం

## సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**నంగునూర్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నర్మెట గ్రామంలో రూ.300 కోట్లతో నిర్మాణంలో ఉన్న ఆయిల్‌ఫాం ఫ్యాక్టరీని త్వరలోనే సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు. సోమవారం నర్మెట ఆయిల్‌ఫాం ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి ముందస్తు ఏర్పాట్లను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఫ్యాక్టరీలోపల బీటీ రోడ్..డ్రైనేజీ నిర్మాణాలలో వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రోడ్ వెంబడి చెట్ల పొదలు తొలగించాలని..పబ్లిక్ మీటింగ్‌కు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయిల్‌ఫాం ఫ్యాక్టరీ ప్రారంభానికి సంబంధించి వేగంగా పనులను పక్కా ప్రణాళికలతో పకడ్బంధీగా సిద్ధం చేయాలని ఆయిల్‌ఫెడ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఉద్యానవనశాఖ అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి, ఆయిల్‌ఫాం ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ఏడుపాయల హుండి ఆదాయం రూ. 26 లక్షల 59 వేలు

**పాపన్నపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ఏడుపాయల హుండీ ఆదాయం 26 లక్షల59 వేల 9 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ వెల్లడించారు. ఏడుపాయల్లోని గోకుల్ షెడ్‌లో ఈ లెక్కింపు సోమవారం కొనసాగింది. 45 రోజులకుగాను హుండి లెక్కింపు నిర్వహించారు. హుండి లెక్కింపు స్పెషల్ ఆఫీసర్, సహాయ కమిషనర్ సులోచన పర్యవేక్షణలో కొనసాగింది. కార్యక్రమంలో ఏడుపాయల సిబ్బంది సూర్యశ్రీనివాస్, శ్యామ్, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌శర్మ,బ్రహ్మచారి, రాజు, నరసింహులు, వరుణాచారి పాల్గొన్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా పాపన్నపేట పోలీసు సిబ్బందితో తగిన బందోబస్తు చర్యలు చేపట్టారు.


హుండీ లెక్కిస్తున్న దృశ్యం


రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్

## భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**పాపన్నపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త :** భూభారతి సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, ఇందిరమ్మ మోడల్ హౌస్ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. పాపన్నపేట మండలంలో తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు,ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ మోడల్ హౌస్‌ని పరిశీలించి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## ఒక సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానం

### సిద్దిపేట సిపి అనురాధ



మాట్లాడుతున్న సిపి అనురాధ

**కొండపాక, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ఒక సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సిద్దిపేట జిల్లా పోలీసు కమిషనర్ డాక్టర్ అనురాధ అన్నారు. సోమవారం కుకునూరుపల్లి పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 16 సిసి కెమెరాలను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంతోపాటు నిందితులను గుర్తించడంలో సిసి కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. సిసి కెమెరాలు 24 గంటలు నిరంతరం పని చేస్తాయన్నారు. సిసి కెమెరాలు ఉన్న ఇళ్లల్లో, కాలనీల్లో చోరీలు చేయడానికి దొంగలు భయపడతారని ఆమె చెప్పారు. రోడ్లపై ఉన్న దుకాణదారులు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు. సిసి కెమెరాలఏర్పాటుకు సహకరించిన వివిధ కుల సంఘాల, వ్యాపార సంఘాల ప్రతినిధులను ఆమె అభినందించారు. పనిచేయని సిసికెమెరాల గురించి, నూతన కెమెరాల ఏర్పాటు గురించి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి నర్సింహులు, తొగుట సిఐ లతీఫ్, కొండపాక ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, వ్యాపారస్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో జాతీయ సంస్థాగత ర్యాంకింగ్‌పై అవగాహన సదస్సు

**ములుగు, ఆగస్టు 11 (ప్రభాతవార్త):** మండల కేంద్రలోని శ్రీకొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం, తెలంగాణ ఉన్నత విద్యా మండలి హైదరాబాద్ సంయుక్తంగా సోమవారం విశ్వవిద్యాలయ ప్రధాన కార్యాలయంలో జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ఒకరోజు అవగాహన సదస్సును విశ్వవిద్యాలయ ఉపకులపతి దండ రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయ ఉపకులపతులు పాల్గొనగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన లైబ్రరీని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఉపకులపతి దండ రాజిరెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్యలో నాణ్యతను పెంచడం ర్యాంకింగ్ ప్రాముఖ్యత గురించి వివరించారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ర్యూస్సీ అనే పుస్తకాన్ని విడుదల చేసి విద్యార్థులకు, అధ్యాపకులకు డిజిటల్ లైబ్రరీ సేవలను సులభతరం చేసేందుకు (మై లైబ్రరీ ఆన్ ఫింగర్ టిప్స్) అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించారు. ఎన్ఐఆర్ఎఫ్ పద్ధతులు వాటిలో ఉత్తమ విధానాలపై నివేదిక సమర్పించారు. ర్యాంకింగ్‌ను ప్రభావితం చేసే సవాళ్లను అధిగమించడానికి అనుసరించాల్సిన వ్యూహాలను వివరించారు. డాక్టర్ వీరాంజనేయులు మాట్లాడుతూ ర్యాంకింగ్ తగ్గడానికి ప్రధాన కారణాలను, వాటిని అధిగమించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. అనంతరం ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌ను మెరుగుపరచడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పురుషోత్తం, ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, ఆయా విశ్వవిద్యాలయాల ఉపకులపతులు ప్రొఫెసర్ కిషన్‌కుమార్‌రెడ్డి, ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, ప్రొఫెసర్ జిఎన్.శ్రీనివాస్, ప్రొఫెసర్ ఎం.జ్ఞానప్రకాష్, ప్రొఫెసర్ నందకుమార్‌రెడ్డి, ఆయా విశ్వవిద్యాలయాల డీన్‌లు, రిజిస్ట్రార్లు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, లైబ్రేరియన్లు, డైరెక్టర్లు, శ్రీకొండా లక్ష్మణ్ విశ్వవిద్యాలయ అధికారులు డాక్టర్ భగవాన్, డాక్టర్ చీనా, సురేష్‌కుమార్, లక్ష్మీనారాయణ, శ్రీనివాసన్, రాజశేఖర్, విజయ తదితరులు పాల్గొన్నారు.


జ్యోతిప్రజ్వలన చేసి అవగాహన సదస్సును ప్రారంభిస్తున్న దృశ్యం

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో 'బయోమెట్రిక్' అమలుచేయాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం, ఇతర అంశాలపై సమీక్షించి మాట్లాడారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆకస్మికంగా తనిఖీ చేసిన సమయంలో వైద్యసిబ్బంది హాజరు విషయంలో కొన్ని లోటుపాట్లను గుర్తించడం జరిగిందన్నారు. ఇకనుంచి అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్ణీత సమయం ప్రకారం వైద్యులు, సిబ్బంది విధులకు హాజరై బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్‌ను ఆదేశించారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ఇంజనీరింగ్‌శాఖ కార్యాలయాలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల స్థలాలలో సోలార్ సిస్టం ద్వారా విద్యుత్ ఉత్పాదనకు చర్యలు తీసుకుంటుందని అన్నిశాఖలకు సంబంధించి భవనాలు, స్థలాల వివరాలను తమ శాఖల అధికారులకు అందజేయాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాకు ఇచ్చిన 22 లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని వారంలోగా లక్ష్యాలను పూర్తి చేయాలని చెప్పారు. అనుమతులులేకుండా ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే ఆహార పదార్థాల నాణ్యతను అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించేలా చూడడంతో పాటు అక్కడే అధికారులు భోజనం చేయాలని ఆదేశించారు.


ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడానికి ప్రాధాన్యతనివ్వాలి**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యతనివ్వాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. జిల్లా అధికార యంత్రాంగంపై విశ్వాసంతో ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు ఎంతో నమ్మకంతో దరఖాస్తులను అందజేస్తారని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, డీఆర్వో నాగరాజమ్మ, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహెమాన్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**ప్రజావాణిలో నీళ్లు నలిమిన మున్సిపల్ కమిషనర్ సస్పెండ్ చేస్తానని హెచ్చరించిన కలెక్టర్**

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని భవానినగర్ కాలనీ రోడు-2లో బొంగు రాంరెడ్డి రోడ్డును ఆక్రమించుకొని షెడ్ నిర్మాణం చేపట్టారని చర్యలు తీసుకోవాలని కోరుతూ కాలనీ వాసులు కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాకలెక్టర్ హైమావతికి దరఖాస్తును అందజేశారు. అక్రమ నిర్మాణం జరుగుతున్న సమయంలో మున్సిపల్ అధికారులకు కాలనీవాసులు కలిసి విన్నవించినా పట్టించుకోకుండా నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కలెక్టర్ హైమావతి ప్రజావాణిలో ఉన్న మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్‌ను పిలిచి వివరణ అడుగ్గా ఒక్కసారి నీళ్ల నమలడంతో సస్పెండ్ చేస్తానని కలెక్టర్ హెచ్చరించారు. సర్వే రిపోర్టు ఆధారంగానే అనుమతి ఇచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్ చెప్పడంతో అక్కడేఉన్న కాలనీవాసులు కమిషనర్ అబద్దాలు చెబుతున్నారని ఆరోపించారు. దీంతో కలెక్టర్ స్వతంత్ర అధికారితో విచారణ చేయించి న్యాయం చేస్తానని కలెక్టర్ కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. అలాగే తొగుట మండలంలో నిర్మించిన మల్లసాగర్ రిజర్వాయర్ కోసం తమ నుంచి తీసుకున్న భూమిలో వినియోగించుకొని భూమిని తాము సాగు చేసుకోవడానికి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వేములఘాట్ గ్రామ రైతులు ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చారు.


సింగూరు ప్రాజెక్టులో పెరుగుతున్న నీటి మట్టం

## సింగూరు ప్రాజెక్టులో పెరుగుతున్న నీటి మట్టం

**పుల్‌కల్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** సింగూరు ప్రాజెక్టులో రోజు రోజుకు నీటి మట్టం పెరుగుతోంది. గత రెండు మూడు రోజులుగా సింగూరు ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రాజెక్టులో నీటి కళ ఏర్పడింది. సోమవారం సాయంత్రం6 గంటల వరకు ప్రాజెక్టులోకి 5170 క్యూసెక్కుల వరద నీరువచ్చి చేరినట్లు ప్రాజెక్టు రికార్డులు దృవీకరిస్తున్నాయి. ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యం 528.600 మీటర్లకు 29.917 టీఎంసీల నీటి మట్టం కలిగి ఉంది. హెచ్‌ఎండబ్ల్యూకు80 మిషన్ భగీరథకు 70 క్యూసెక్కులు సరఫరా అవుతున్నాయి. సింగూరు ఎడమ ప్రధాన కాలువకు 60 క్యూసెక్కులు, తాలెల్మ ఎత్తిపోతలకు37 క్యూసెక్కులు, 390 క్యూసెక్కుల నీరు ఆవిరి అవుతుండగా మొత్తం 633 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా నమోదయినట్లు ప్రాజెక్టు డీఈఈ నాగరాజు, ఏఈ మహిపాల్‌రెడ్డిలు తెలిపారు.

**విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**

## ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి : దత్తురెడ్డి

**నారాయణఖేడ్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవాల సందర్భంగా వాల్‌పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తురెడ్డి మాట్లాడుతూ 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ లోని లక్నో నగరంలో ఆవిర్భవించి భారతదేశ స్వతంత్రం కోసం దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆవిర్భావించిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. "చదువుతూ పోరాడు చదువుకై పోరాడు" అనే నినాదంతో విద్యారంగ సమస్యల కోసం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పైన నాటినుండి నేటి వరకు విద్యార్థి ఉద్యమాలకు పురుడు పోస్తూ ప్రభుత్వ విద్యారంగా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేస్తున్న ఘనత ఏఐఎస్ఎఫ్ అని కొనియాడారు. దేశంలో రానున్న రోజుల్లో విద్యారంగం భ్రష్టు పట్టే ప్రమాదంలో ఉందని విద్యార్థులంతా ఏకదాటిపై వచ్చి విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ శక్తుల నుండి విద్యను రక్షించి పేదవారికి విద్యను అందే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. దేశంలో కామన్ విద్య విధానాన్ని అమలు చేయాలన్నారు. జిడిపిలో విద్యారంగానికి 10శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్నారు. రాష్ట్ర బడ్జెట్లో కూడా 30శాతం నిధులు విద్యకు కేటాయించి విద్యారంగాన్ని ముందుకు తీసుకెళ్లేలా చర్యలు అదేవిధంగా 90 వసంతాల సందర్భంగా ఈనెల 12 నుండి 30వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్ ఇసాక్ విద్యార్థులు పాల్గొన్నారు.


ప్రమాణ స్వీకారం చేసిన డైరెక్టర్లను సన్మానిస్తున్న దృశ్యం

## నాచారం దేవస్థానం డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 11 (ప్రభాతవార్త):** నాచారం దేవస్థానం డైరెక్టర్లుగా కూచవరం సంతోష్ పంతులు, నాయకం శ్రీనివాస్‌లు సోమవారం నాచారంలో ప్రమాణస్వీకారం చేసిన అనంతరం గజ్వేల్‌లో తీగుల్ తాజా మాజీ సర్పంచ్ కప్పర భానుప్రకాష్‌రావుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. భానుప్రకాష్‌రావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందని, గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, మేమంతా ఒక్కటే, మా నినాదం కాంగ్రెస్ అని, అందరం కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల గెలుపు లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు తెలిపారు. నాచారం దేవస్థానం డైరెక్టర్లు సంతోష్‌పంతులు, నాయకం శ్రీనివాస్‌లు మాట్లాడుతూ నాచారం ఆలయానికి సేవ చేసుకునే భాగ్యం కలగడం సంతోషంగా ఉందని, మాకు అవకాశం రావడానికి సహకరించిన టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాచారం దేవస్థానం అభివృద్ధి కోసం ప్రభుత్వ సహకారంతో శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక్కో పథకాన్ని అమలు చేస్తుండగా కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలుస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జయల వేణుగోపాల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ జానీగౌడ్, నాయకులు రాజు, స్వామి, లింగం, అరికల స్వామి, శ్రీనివాస్, నిమ్మ రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏసిపి నరసింహులు

## మహిళల రక్షణకే ప్రాధాన్యం : ఏసిపి

**కొండపాక, ఆగస్టు 11, ప్రభాతవార్త :** సైబర్ నేరాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని గజ్వేల్ ఏసిపి నరసింహులు అన్నారు. సోమవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం, ఎంఈఓ బచ్చలి సత్తయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళల రక్షణకు ఉన్న చట్టల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఈవ్‌టీజింగ్, గంజాయి, మత్తు పదార్థాలు, సిసి కెమెరాల ఉపయోగం గురించి విద్యార్థులకు వివరించారు. చదువుకునే వయస్సులో ఏలాంటి చెడు వ్యసనాలకు గురికాకుండా జాగ్రత్తలగా ఉండాలని సూచించారు. ఏకగ్రతతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. బస్ స్టేషన్లల్లో, రద్దీ ప్రదేశాల్లో మహిళలకు ఎమైన ఇబ్బందులు కలిగితే వెంటనే 100 కాల్ చేయాలని సూచించారు. ఎవరికి మన బ్యాంకు ఒటిపిలను ఎవరికి చెప్పవద్దని, తెలియని వ్యకులు పోన్ చేస్తే వారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుడదని తెలిపారు. అయన కార్యక్రమంలో తొగుట సిఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాలలో అక్రమ నిర్మాణాల తొలగింపు

**కంది, ఆగస్టు 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చేర్యాలలో జాతీయ రహదారిపక్కన అక్రమణకు గురిచేసిన కోట్ల విలువచేసే భూమి లకు అక్రమార్కులు ఎసరు పెట్టకుండా సోమవారం రెవిన్యూ అధికారులు అడ్డుకున్నారు. ఆక్రమంగా నిర్మించిన నిర్మాణాలన తహీల్దార్ రవికుమార్ ఆదేశాలతో డిప్యూట తీహసీల్దార్ కిరణ్‌కుమార్, రెవెన్యూ ఆర్ఐ రంగయ్య సిబ్బందితో వెళ్లి అక్రమ నిర్మాణాలను తొలగించారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

### ఎస్‌పి పరితోష్ పంకజ్

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకున్న వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్‌పి పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. సంగారెడ్డిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని ఆయా మండలాల నుంచి వచ్చిన వారి నుంచిప ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఫిర్యాదులు అందుకున్న ఎస్‌పి సంబంధిత పోలీసు ఠాణాకు ఫోన్ చేసి ఫిర్యాదులపై ఆరా తీశారు. చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని పోలీసు ఠాణా ఎస్‌హెచ్‌ఓలకు సూచించారు. ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌పి జిల్లా ప్రజలకు సూచించారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**కొల్చారం, ఆగస్టు 11(ప్రభాతవార్త):** మనోవేదనతో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని చిన్న ఘనపూర్ గ్రామంలో సోమవారం జరిగింది. ఎస్ఐ అహ్మద్ మోయుద్దీన్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన మైసగళ్ల పురుషోత్తం(37), కవిత దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరు గతంలో హైదరాబాదులో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. నెలరోజుల క్రితం స్వగ్రామానికి తిరిగి వచ్చి వ్యవసాయం చేసుకుంటూ ఉన్నారు. ఈ క్రమంలో పురుషోత్తం ఎలాంటి పనులు చేయకుండా జులాయిగా తిరగడంతో కుటుంబ పోషణ కష్టమైంది. ఆర్థిక ఇబ్బందులతో అతడు తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. సోమవారం ఉదయం భార్య కవిత చర్చికి వెళ్లగా పురుషోత్తం ఎవరు లేనిసమయంలో ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య ఇంటికి తిరిగి వచ్చి చూడగా అతడు దూలానికి వేలాడుతూ కనిపించాడు. కుటుంబ సభ్యుల సహాయంతో అతన్ని మెదక్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు వెల్లడించారు. మృతుడి భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అహ్మద్ మోయుద్దీన్ తెలిపారు.

## వైన్‌షాపులో చోరీ

**చిలిపిచెడ్, ఆగస్టు 11 (ప్రభాతవార్త) :** చిలిపిచేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జగ్గంపేటలోని ఎస్వీఆర్ వైన్‌షాపు తాళాలు పగలగొట్టిన గుర్తు తెలియని దుండగులు కౌంటర్‌లోని నగదు చోరీచేసిన సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగ్గంపేటలోని ఎస్వీఆర్ వైన్స్ షాపులో పనిచేస్తున్న కాట్రోత్ రమేశ్ శనివారం రాత్రి తాళం వేసి వెళ్లాడు. ఉదయం అతనికి వైన్ షాపు షెటర్ తెరిచి ఉందని పక్కన కూల్ డ్రింక్ షాపు నిర్వాహకుడు తెలిపాడు. అతను వైన్‌షాపు ఓనర్‌కు సమాచారం అందించి వెళ్లి చూడగా కౌంటర్‌లో పెట్టిన రూ.24వేలు చోరీ చేసినట్లుగా గుర్తించారు. నిర్వాహకుడు రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## కొల్చారం మండలంలో వరుస దొంగతనాలు

**కొల్చారం, ఆగస్టు 11,ప్రభాతవార్త:** మండలంలో వరుస దొంగతనాల తో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కొల్చారంలో ఆదివారం రాత్రి ముత్యం శ్రీనివాస్ కిరాణా దుకాణం తాళాలు పగలగొట్టి దొంగలు రూ. 30 వేల నగదు, కిరాణా సామాను ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీసులు కిరాణాషాపు వద్ద విచారణ చేశారు. అలాగే శనివారం రంగంపేటలోని తిరుమల రైస్ మిల్‌లో చోరీ చేసి 2 లక్షల 73000 ,10 రోజుల క్రితం మండల కేంద్రం కొల్చారం లోని శ్రీనివాస శర్మ ఇంట్లో 50,000 దొంగలు చోరీ జరిగిన విషయం తెలిసింది. వరుస దొంగతనాలు జరుగుతుండడంతో పోలీసులు పెట్రోలింగ్ గస్తీ పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

# రామాయంపేటలో ఘనంగా తిరంగా యాత్ర

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ప్రజల్లో దేశభక్తి రేకెత్తించడానికి తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశంగౌడ్ అన్నారు. రామాయంపేటలో భారత్ అమృత ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన భారీ జెండా తోపాటు జాతీయ జెండాలు పట్టుకొని విద్యార్థులు, ఏబీవీపీ, బీజేపీ నాయకులు నిర్వహించిన తిరంగా యాత్ర ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో ఉన్న ప్రజలు జాతీయత భావాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈనాడు భారతదేశంపై పొరుగు దేశాలు విరుచుకుపడి అమాయకులైన దేశ ప్రజలను తీవ్రవాదుల రూపంలో చంపివేయడం జరుగుతుందన్నారు. తిరంగాయాత్ర ద్వారా ప్రజలు స్వాతంత్ర్య దినోత్సవం నాడే కాకుండా ఎల్లప్పుడు జాతీయభావాలను పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ దినాల్లో మాత్రమే కాకుండా జాతీయ జెండాలను స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించి దేశస్వాతంత్రాన్ని మనకందించి ప్రాణాలర్పించినవారి కోసం ఎప్పుడూ ధ్యానించాలన్నారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు మాట్లాడుతూ మనమంతా కలిసి కట్టుగా కులాలకు, మతాలకు, రాజకీయాలకతీతంగా జాతీయ భావాలను పెంపొందించుకొని ఒక సైనికునిగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఈ కార్యక్రమానికి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అతి పెద్ద జెండాను పట్టుకొని కళాశాల మైదానం నుండి పట్టణవీధుల గుండా వందేమాతరం నినాదాలు చేస్తూ సిద్దిపేట్ చౌరస్తా నుండి 44వ జాతీయ రహదారి బస్టాండ్ ఎదురుగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు శీలం అవినాష్‌రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు జంగంపల్లి శంకర్‌గౌడ్, అల్లాడి రమేష్, ఓబిసి జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్. బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిమ్మనమైన శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ వెలుముల సిద్ధ రాములు. మండల అధ్యక్షులు నవీన్‌గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మన్నే ప్రవీణ్‌రాజు, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ ఉపాధ్యక్షులు మర్కు వెంకటేష్ సగర, మంగలి భరత్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్‌గౌడ్, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంత్, సీనియర్ నాయకులు కార్తీక్, నాగరాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.


రామాయంపేటలో తిరంగా యాత్ర భారీ ర్యాలీ

## నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో న్యూపవర్ కుంగ్‌ఫూ విద్యార్థులసత్తా


కరాటేలో సప్రతిభ కనబర్చిన విద్యార్థులతో మాస్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త :**
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని న్యూ పవర్ కుంగుఫు అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఇటీవల మహాబూబ్‌నగర్‌లోని రోజీ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన శ్రీ హనుమాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా 4వ నేషనల్ కరాటే, కుంగ్‌ఫూ, తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2025లో ఈ అకాడమీకి చెందిన విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ఈ పోటీల్లో రాహుల్, చేతన్, ప్రేమ్ మొదటి స్థానంలో నిలిచి విజేతలుగా నిలిచారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులతో పోటీపడి వీరు ఈ విజయాన్ని సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రాండ్ మాస్టర్ కనకం యాదవ్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ ఛాంపియన్ షిప్‌ను విజయవంతంగా నిర్వహించిన వెంకటేష్ మాసస్టర్‌ను ఆయన అభినందించారు. క్రీడల్లో పిల్లలను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కనకం యాదవ్ తల్లిదండ్రులకు సూచించారు. క్రీడల వల్ల శారీరక, మానసకి ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ బాలరాజ్, నంది అవార్డు గ్రహిత అహ్మద్‌ఖాన్, శివకృష్ణ మాస్టర్‌తో పాటు పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణతోనే ఆరోగ్యం

### -డాక్టర్.అమూల్య ప్రియదర్శిని


విద్యార్థులకు ఆల్బెండోజల్ మాత్రలనువేస్తున్న వైద్యాధికారిణి

**దౌల్తాబాద్, ఆగష్టు 11, ప్రభాతవార్త:**
నులిపురుగుల నివారణలో భాగంగా సోమవారం చంద్రకల్ గ్రామంలోని మెథడిస్ట్ హైస్కూల్‌లో విద్యార్థులకు ఆల్బెండోజల్ మాత్రలను దౌల్తాబాద్ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్.అమూల్య ప్రియదర్శిని పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్.అమూల్య ప్రియదర్శిని మాట్లాడుతూ...నులిపురుగుల నివారణతోనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. మండలంలోని ప్రతీ పాఠశాల, అంగన్వాడీ, కళాశాలలోని విద్యార్థులందరికి మాత్రలు పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోష్, సూపర్ వైజర్ రఫీ, ఎఎన్ఎం సులోచన తదితరులు పాల్గొన్నారు.

## యజ్ఞాలతో సమాజ ప్రశాంతత


యజ్ఞం చేస్తున్న భక్తులు, పాల్గొన్న విఠల్‌రావు ఆర్య, మచ్చ సుధాకర్‌రావు

**జిల్లేడు చౌదరిగూడెం, అగస్టు, 11, ప్రభాతవార్త :**
యజ్ఞాలు చేయడం వల్లన పమాజంలో ప్రశాంతత నెలకొంటుందని ఆర్య ప్రతినిధి సభా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రధాన్ విఠల్‌రావు ఆర్య అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆర్య సమాజ్ భవనంలో నిర్వహించిన యజుర్వేద పారాయణ యజ్ఞం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యజ్ఞం చేయడం వల్లన పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. అలాగె వాతవరణంలో కాలుష్య నిరవాణ జరుగుతుందని ఆయన పెర్కోన్నారు. యజ్ఞాలు చేయడం వల్లన మానసిక ప్రశాంతత ఏర్పాడుతుందని, ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని పెర్కోన్నారు. ప్రతి సంవత్సరం జిల్లెడు చౌదరిగూడలో యజ్ఞాలు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు దైవ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు. భక్తి భావన కలిగివున్న వారు ఇతరులకు హాని చేయరని ఆయన తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మచ్చ సుధాకర్‌రావు, కొనెరు నర్సింగరావు, కొనెరు శ్రీనివాస్, చిన్నయ్య, బస్వరాజు, శివరాజు, మురళి, స్వామి, వేణు. పెంటయ్య, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా...?

### -అధ్వాన్నంగా తయ్యారైన మోత్కుపల్లి, బార్వాద్ రోడ్డు

### -తృటిలో తప్పిన కారు ప్రమాదం


మోత్కుపల్లి నుంచి బార్వాద్ వెళ్ళేమార్గ మధ్యలో కల్వార్టు దగ్గర గుంతలో పడిపోయిన కారు,

**కోట్‌పల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామం నుంచి బార్వాద్ వెళ్ళే రహదారి పూర్తిగా అద్వనంగా తయ్యారై కంకర తేలి ఉంది దింతో వచ్చే వాహనలు ఇబ్బందులు పడుతూ ప్రమాధలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులకు కనీసం స్పాచి వర్కు చేయాలని ఎన్నిసార్లు మోరపెట్టుకున్న అధికారులు స్పందించడం లేదని గ్రామస్థులు వాహనదారులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం నాడు మోత్కుపల్లి నుంచి బార్వాద్ వెళ్ళుతున్న కారు మోత్కుపల్లి గ్రామ సమీపన ఉన్న కల్వర్టు పూర్తిగా గుంతపడి ఉన్నది గమనించకపోవడంతో గుంతలో కారు పడిపోయింది. ఎవరికి కుడా ఎలాంటి ప్రమాధం చోటు చేసుకోలేదని. కారు తీయడానికి గ్రామస్థుల సహాయంతో తాడుతో కట్టి గుంజడం జరిగిందని వాహన దారులు పేర్కొన్నారు. రాత్రి వేళ్ళలో వాహనలపై వేళ్ళలంటే ఇబ్బందులకు గురి అవుతున్నామని గ్రామస్థులు, వాహనదారులు తీవ్రంగా అవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి కనీస స్పాచి వర్కుచేసి ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, వాహనదారులు కోరుతున్నారు.

# నర్సాపూర్ పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే

### -ప్రజల ఇబ్బందులు తెలుసుకునేందుకు పర్యటించిన ఎమ్మెల్యే సునీతారెడ్డి


మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డితో కలిసి పర్యటిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

**నర్సాపూర్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
ఇటీవల కురిసిన వర్షాలకు ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకునేందుకుగాను సోమవారం ఎమ్మెల్యే సునీతారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డితో కలిసి నర్సాపూర్ పట్టణంలోని పలు మున్సిపల్ వార్డుల్లో పర్యటించారు. ఇటీవల కురిసిన వర్షాలకు శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లను. మురికికాలువలను. ముఖ్యంగా విఘ్నేశ్వరకాలనీలోని ఇళ్లలో నీరుచేరడంతో ఆ కాలనీ ప్రజలను అడిగి వివరాలు తెలుసుకొని పరిస్థితులను పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం వచ్చిదంటే పట్టణ ప్రజలు పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. పలు వార్డుల్లో ఇళ్లు శిథిలావస్థకు చేరుకోగా వాటిల్లో ఉండకూడదని ఆమె సూచించారు. వర్షాకాలంలో ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియదు కనుక జాగ్రతగా ఉండాలన్నారు. అంతేగాక ప్రజలు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పట్టణంలో ఎటువంటి సంఘటనలు జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలని పట్టణప్రజలను అప్రమత్తంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డికి సూచించారు. ఈమేరకు వర్షాకాలంలో పట్టణంలోని ముఖ్యంగా విఘ్నేశ్వర కాలనీవాసులు, పలువార్డుల్లోని ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు గాను కృషి చేస్తానని ఎమ్మెల్యే సునీతారెడ్డి తెలిపారు.

**సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే...**
నర్సాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి బాధిత కుటుంబాలకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీచేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని శివంపేట, కొల్చారం మండలాలకుచెందిన అనారోగ్యానికి గురై చికిత్సలు చేయించుకుంటున్న బాధితులకు మంజూరైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సునీతారెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నయీముద్దీన్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యంగౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భోగ శేఖర్, పట్టణ అధ్యక్షుడు పంబల్ల బిక్షపతి, మాజీ కౌన్సిలర్ పంబల్ల రామచందర్, నాయకులు బాల్‌రెడ్డి, రింగుల ప్రసాద్, షేక్ హుస్సేన్, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్డులలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కంచాలి

### -మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి


ప్రజలతో మాట్లాడుతున్న నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి తదితరులు

**నర్సాపూర్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలను వెంటనే రిష్కరించాని మున్సిపల్ కమీషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి మున్సిపల్ అధికానుల, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఇటీవల కురిసిన వర్షాలకు పట్టణంలోని వార్డుల్లో పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకునేందుకు నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి అధికారులతో లకిసి నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని 6,7,9,10 వ వార్డులనుపరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి ఈ వార్డులలో వర్షాలకు శిధిలావస్థకు చేరుకున్న ఇండ్లను పరిశీలించారు. అంతేగాక రోడ్లను, మురికికాలువలను పరిశీలించారు. వార్డుల పరిసరాల్లో ఎటువంటి చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. నీటి నిల్వ ఉన్న స్థలంలో నీటిని తొలగించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ వర్షాకాలంలో ఈ వార్డులలో ఇండ్లు కూలిన సంఘటన జరగలేదు కానీ ఒక ఇల్లు మాత్రం కూలిందని తెలిపారు. ఇందులో ఎటువంటి నష్టం జరగలేదని ఆయన పేర్కొంటూరు. పట్టణ ప్రజలు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, ఎన్విరాన్మెంటల్ ఏఈ శ్రీకాంత్, వార్డు అధికారులు దుర్గయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నులిపురుగుల నివారణ మందులు తప్పనిసరి

### -ఎమ్మెల్యే సునీతారెడ్డి


విద్యార్థులకు నులిపురుగుల నివారణమందునువేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

**నర్సాపూర్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు నులిపురుగుల నివారణ మందు చుక్కలను వేయించాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే సునీతారెడ్డి నర్సాపూర్ పట్టణంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పిల్లలకు నులిపురుగుల నివారణ మందుచుక్కలను వేశారు. కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ నయీముద్దీన్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యంగౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భోగ శేఖర్, పట్టణ అధ్యక్షుడు పంబల్ల బిక్షపతి, మాజీ కౌన్సిలర్ పంబల్ల రామచందర్, నాయకులు బాల్‌రెడ్డి, రింగులప్రసాద్, షేక్ హుస్సేన్, ఉపాధ్యాయులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రలతో రక్తహీనత దూరం

**మునిపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం వల్ల పిల్లలలో రక్తహీనత దూరం అవుతుందని ఎంపిడిఓ హరినందన్‌రావు అన్నారు. నేషనల్ డివార్మింగ్‌డే సందర్భంగా మోడల్ సూకల్‌లో ఆల్బెండజోల్ మాత్రలను సిబ్బందితో కలిసి విద్యార్థులకు అందజేశారు. మూడుసంవత్సరాల నుండి 19సంవత్సరాల పిల్లలందరికీ 1టాబ్లెట్ నమిలి మింగాలని తెలిపారు. ఈటాబ్లెట్ వేసుకోవడం వల్ల మానసిక, శారీరక అభివృద్ధి ఉంటుందన్నారు.

## విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

### -విష్ణు విద్యాసంస్థల చైర్మన్ కెవి విష్ణురాజు


విద్యార్థులకు బహుమతులను అందించి అభినందిస్తున్న కెవి విష్ణురాజు

**నర్సాపూర్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు సోషల్‌మీడియా అయిన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటి వాటికి దూరంగా ఉండాలని ఏది నిజమైన విషయం అనేది తెలుసుకొని తద్వారా ఇతరులకు మెసేజ్ పంపించాలని అప్పుడే మంచి ఆలోచనలకు బంగారుబాట ఉంటుందని పేర్కొంటూ, పట్టుదలతోచదివి జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని విష్ణు విద్యాసంస్థల చైర్మన్ కెవి విష్ణురాజు అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన 29వ నూతన ఇంజనీరింగ్‌విద్యార్థుల పరిచయ వేదిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెవి విష్ణురాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మొదటిసంవత్సరం సెమిస్టర్‌లో ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఓరియంటేషన్ ప్రోగ్రాం పుస్తకాలను చైర్మన్ చేతులమీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్‌దుబే, డిజిఎం కాంతారావు, మేనేజర్ బాపిరాజు, టిఎల్ఎన్ సురేష్, ఎవో సతీష్‌చంద్ర, రవి, కిరణ్, డాక్టర్ రాజు, అన్నివిభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు

**కొడంగల్, అగస్టు 11, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని యువజన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం హైద్రాబాద్ జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో యువజనకాంగ్రెస్ జాతీయకార్యదర్శి కృష్ణంరాజు, సామాజిక కార్యకర్త, కొడంగల్ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు, కాంగ్రెస్‌నాయకులు మురారి వశిష్ట, మునీర్ తదితరులు సిఎంను కలిశారు. ఈసందర్భంగా కొడంగల్ నియోజకవర్గ సమస్యలపై సిఎంకు వారు వివరించారు.

# కమీషన్ల కోసం తప్ప ప్రజల అవసరాల కోసం పనిచేయలేదు

### -నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్


మాట్లాడుతున్న నర్సాపూర్ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్ తదితరులు

**నర్సాపూర్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఆ పార్టీ నాయకులు చేసిన తప్పిదాల వల్లె నర్సాపూర్ 9 వ వార్డు విఘ్నేశ్వర కాలనీ ఇండ్లళ్ళ కు వర్షపు నీరు చేరుతున్నాయని ఈ మేరకు బిఆర్ఎస్ నాయకులు నర్సాపూర్ పట్టణంలో కమిషన్ల కోసమే పనులు చేశారు తప్ప ప్రజా అవసరాల కోసం చేయలేదని నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్ ఆరోపించారు. సోమవారం నర్సాపూర్ మున్సిపల్ పరిధి లోని 9వ వార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9వ వార్డులో ఇటీవల కురిసిన వర్షాలకు ఇండ్లలోకి నీళ్ల చేరాయన్నారు దీంతో ఈ కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఈ కాలనీలో ఇండ్లలో నీరు చేరడానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన పనులేనన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే బస్టాండ్ కుంట ను పూడ్చి వేసి వర్షపు నీరు ఎక్కడికి వెళ్లకుండా ఎలాంటి పనులు చేయలేదని ఆరోపించారు. దీంతో ప్రతి సంవత్సరం ఈ కుంట నుండి నీరంతా విఘ్నేశ్వర కాలనీలో గల ఇండ్లలో చేరుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నర్సాపూర్ పట్టణంలో నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి అధ్వర్యంలో నమస్తే నర్సాపూర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కాలనీలో నెలకొన్న సమస్యను పరిష్కారం చేస్తామన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సాపూర్ అభివృద్ధికి పది కోట్ల నిధులు మంజూరైన కేవలం ఎనిమిది కోట్ల పనులు చేసి అట్టి కాంట్రాక్టర్ కు బిల్లులు ఇవ్వలేని టిఆర్ఎస్ ప్రభుత్వ పాలన అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తామని చెప్పి 10 సంవత్సరాల కాలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నర్సాపూర్ పట్టణానికి 500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించి నిర్మాణాలు చేపడుతుందన్నారు. అయితే ప్రస్తుతం వర్షాలకు కూలిన ఇండ్లకు సైతం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని ఆయన అన్నారు. టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులను విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు. నమస్తే నర్సాపూర్ కార్యక్రమంతో పట్టణ అభివృద్ధి చేసి తీరుతామని రిజ్వాన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్ తో పాటు నాయకులు ఎద్దు మల్లేష్ యాదవ్, రషీద్, కుమ్మరి సురేష్, రవి బాబు, రవిశంకర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఒకేషనల్ టీచర్లకు 12 నెలలు వేతనం ఇవ్వాలి


రేవంత్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న ఒకేషనల్ టీచర్ కృష్ణ

**దౌల్తాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో పనిచేస్తున్న 1,200మంది ఒకేషనల్ టీచర్లకు 10నెలలకు బదులుగా 12నెలల వేతనం ఇవ్వాలని దౌల్తాబాద్ మండల కేంద్రంలోని హైస్కూల్‌లో పనిచేస్తున్న ఒకేషనల్ టీచర్ కృష్ణ సోమవారం సిఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఇందుకుగాను సిఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగిందని అన్నారు.

## నాటి మాట నేడు నిజయమైంది

### - హాజీపల్లి మాజీ ఉప సర్పంచ్ సుదర్శన్



మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఉపసర్పంచి సుదర్శన్

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
మాట ఇవ్వడం సులభం... నిలబెట్టుకోవడమే కష్టం... కష్టాన్ని జయించడమే నిజమైన మనిషి లక్షణం... ఆ లక్షణాలు మా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు పుష్కాలంగా ఉన్నాయని, అందుకే నాటి మాట నేడు నిజం చేశారని, నిరుపేదరాలికి ఓ గూడు దక్కిందని హాజీపల్లి గ్రామం మాజీ ఉపసర్పంచి సుదర్శన్ అన్నారు. సోమవారం హాజీపల్లి గ్రామంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహాకారంతో నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహాప్రవేశం కార్యక్రమంలో ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. గతంలో నిరుపేదలకు గూడు కట్టిస్తానని మాట ఇచ్చిన ఎమ్మెల్యే నేడు ఆమాటకు కట్టుబడి ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో గ్రామ పర్యటనకు వచ్చినప్పుడు నిరుపేద మహిళ స్వరూప పెంకుటిల్లును చూసి చలించిపోయారని ఆయన గుర్తుచేశారు. ఆ సందర్భంగా ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చి, నేడు ఆహామీని నిలబెట్టుకోవడం అభినందనీయమని ఆయన కొనియాడారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే శంకర్ నిరుపేదలకు ఇచ్చినమాట నిలబెట్టుకోవడంలో ముందున్నారని, ఇలాంటివ్యక్తి ఈనియోజకవర్గానికి ఎమ్మెల్యే కావడం మన అదృష్టమని ఆయన అన్నారు. నిరుపేద కుటుం బానికి నీడనిచ్చి వారికి అండగా నిలిచిన ఎమ్మెల్యేకు గ్రామస్థుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో తన వంతు సహయ సహకారాలు ఎల్లప్పుడు అందజేస్తానని ఆయన మీడియాముఖంగా హామీ ఇచ్చారు. అదేవిధంగా గతంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామం ఆదర్శగ్రామంగా నిలిచిందని, ప్రస్తుతం ఎమ్మెల్యే సహితం గ్రామానికి అన్ని విధాలుగా అండగా ఉంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన ఉచిత వైఫై పథకాన్ని ఎమ్మెల్యే తమ గ్రామానికి కేటాయించారని, ప్రస్తుతం సుమారు 250 కనెక్షన్లు తమ గ్రామంలో గడప గడపకు అందజేస్తూ వాటి పనితీరును పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, గ్రామస్థులు, ఇందిరమ్మ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరాఘవేంద్రస్వామి పూజలు

### -ముగిసిన ఆరాధనోత్సవాలు..పాల్గొన్న భక్తజనం


తూంకుంట లోని శ్రీగాయిత్రీ మాత క్షేత్రంలో శ్రీరాఘవేంద్ర స్వామి ఆరాధనోత్స వాలు, జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 11, ప్రభాతవార్త**
తూంకుంటలోని శ్రీగాయిత్రీ క్షేత్రంలో శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు మూడవరోజు ఘనంగా జరిగి సాయంత్రంతో ముగిశాయి. సోమవారం శామీర్‌పేట మండలంలోని తూంకుంటలోని శ్రీగాయిత్రీ క్షేత్రంలో శ్రీరాఘవేంద్రస్వామి 354వ ఆరాధనోత్సవాలు మూడవరోజున ఘనంగా నిర్వహించారు. సాయంత్రంతో ఆరాధనోత్సవాలు ముగిశాయి. ఈసందర్భంగా ఆలయవ్యవస్థాపకులు ఎస్ఎల్ఎన్ మూర్తి మాట్లాడుతూ శ్రీస్వామి వారి ఆరాధనోత్సవాలలో మూడవ రోజు ముఖ్యమైనదని అన్నారు. స్వామివారు బృందావనం నుంచి బయటకు వచ్చి భక్తులకు ఆశీస్సులు అందించిన రోజని అన్నారు. వేదబ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రధాన అర్చకులు రాఘవేంద్ర పండితుడు స్వామి పలువురు బ్రాహ్మణులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధనో త్సవాల సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల భక్తులతో పాటు నగరానికి చెందిన పలువురు భక్తులు పాల్గొన్నారు.

## మూడుచింతలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి మృతి

**శామీర్‌పేట, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
మూడుచింతలపల్లి గ్రామ మాజీ సర్పంచు కామిడి మధుసూదన్‌రెడ్డి (70) అనారోగ్యంతో ఉంటూ మృతిచెందారు. సోమవారం ఉదయం మూడుచింతలపల్లిగ్రామ మాజీసర్పంచు కామిడి మధుసూదన్‌రెడ్డి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల మాజీ ప్రజాప్రతినిధులు, పలువురునాయకులు, మూడుచింతలపల్లి గ్రామప్రజలు అల్వాల్‌లోని ఆయన నివాసంకు వెళ్లి ప్రార్థీవదేహం వద్ద నివాళులు అర్పించి ప్రగాఢసంతాపం వ్యక్తం చేశారు. సాయంత్రం అల్వాల్‌లో అంత్యక్రియలు నిర్వహించటం జరిగింది. మూడుచింతలపల్లి గ్రామ సర్పంచుగా, శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి స్వర్గీయ కె.మణెమ్మ భర్త కామిడి మధుసూదన్‌రెడ్డి ఉండి ఉమ్మడి మండల అభివృద్ధికి, ఎంసిపల్లి గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. శామీర్‌పేట ఉమ్మడి మండలంలో కామిడి మధుసూదన్‌రెడ్డి మంచి గుర్తింపును పొందారని అన్నారు. రాజకీయ నాయకునిగా వివిధ పార్టీల్లోనూ ఉమ్మడి మండల నాయకునిగా రాణించారు. అదే విధంగా కేశవరంలోని శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి జూనియర్ కళాశాల చైర్మన్‌గా కూడ కామిడి మధుసూదన్‌రెడ్డి పనిచేసి అందరిలో, విద్యార్థుల్లోనూ మంచి గుర్తింపును పొందటం, విద్యాపరంగా పలు సేవలు అందించి కళాశాల అభివృద్ధికి కృషి చేశారని పలువురు పేర్కొన్నారు.



సమావేశంలో పాల్గొన్న జేఏసి నాయకులు

# నేడు విద్యా సంస్థల బంద్

### చేర్యాల జెఎసి నాయకులు

**చేర్యాల, ఆగస్టు 11, ప్రభాతవార్త :** చేర్యాల ఆత్మగౌరవం కోసం జరిగే పోరాటంలో భాగంగా నేడు(మంగళవారం) విద్యాసంస్థలు సంపూర్ణంగా బంద్ నిర్వహించనున్నాయని జేఏసి నాయకులు తెలిపారు. సోమవారం పట్టణంలోని జేఏసి కార్యాలయంలో వారు మాట్లాడుతూ నేటి విద్యా సంస్థల బంద్‌ను రాష్ట్ర ప్రభుత్వం మినీ సకల జనుల సమ్మెగా గుర్తించి తక్షణమే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం గుర్తించి చేర్యాలను వెంటనే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు రామగళ్ల పరమేశ్వర్, అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, గడిపే బాలనర్సయ్య, పోలోజు వెంకటాద్రి, కుడిక్యాల బాల మోహన్, జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహాచారి, కత్తుల భాస్కర్‌రెడ్డి, బూరుగు సత్తయ్యగౌడ్, నంగి కనకయ్య, లింగంపల్లి బాబు, పొనుగోటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు

### ఎఎంసి డైరెక్టర్ బండారి కనకయ్య


ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కనకయ్య

**చేర్యాల, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతుందని మార్కెట్ కమిటీ మెంబర్ బండారి కనకయ్య తెలిపారు. సోమవారం మండలంలోని రాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం కనకయ్య మాట్లాడుతూ పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వంపై బురదజల్లే ప్రతిపక్షాలకు మెనిఫెస్టోలో లేని సన్న బియ్యాన్ని అందజేయడం చెంపపెట్టులాంటిదని చెప్పారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్క పేదవాడికి ఇళ్లు మంజూరు అవుతుందని, ఇళ్లు మంజూరైన ప్రతి ఒక్కరూ త్వరగా నిర్మాణాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు రంగు తిరుపతిగౌడ్, బండారి సిద్దయ్య, బీరయ్య, బొప్పనపల్లి బాలేష్, బండారి శ్రీనివాస్, కిష్టయ్య, చంద్రయ్య, కుర్మ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలి

### బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జి రవీందర్‌గౌడ్



మాట్లాడుతున్న రవీందర్‌గౌడ్

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** హుస్నాబాద్‌లో సాగుతున్న ఇసుక మాఫియా దోపిడీని అరికట్టాలని బిఎస్‌పి నియోజవకర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, హుస్నాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే లబ్దిదారులకు ఇసుక తక్కువ ధరకు అందించాలన్నారు. ప్రభుత్వం ఒక ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.1400 ఇచ్చేందుకు మైనింగ్ శాఖకు అనుమతులు ఇచ్చిందని చెప్పారు. ఇసుక మాఫియా ఒక ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.600 దోపిడి చేస్తున్నారని తెలిపారు. హుస్నాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలలో ఇసుక డంప్ చేసి అధికారుల అండదండలతో ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే పేదలకు అధిక ధరలకు అమ్ముకుంటూ దోచకతింటున్నారని తెలిపారు. ఇసుక మాఫియా దందాలో మంత్రి పొన్నం ప్రభాకర్ అనుచరులు ఉన్నట్లు తెలుస్తుందన్నారు. ఇసుక మాఫియ దారులపై ఆర్డీఓ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని లేదంటే బిఎస్‌పి పక్షన ఆందోళనలు చేస్తామన్నారు. సమావేశంలో పార్టీ ప్రతినిధులు మారిశెట్టి సుధాకర్,ఎలగందుల శంకర్, దేగల వెంకటేష్, వేల్పుల రాజు, దుండ్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**బెజ్జంకి, ఆగస్టు 11, ప్రభాతవార్త :** మండలంలోని గూడెం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్, మండల కేంద్రానికి చెందిన కత్తి మల్లయ్య ఇటీవల మరణించగా బాధిత కుటుంబీకులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సోమవారం పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట పార్టీ నాయకులు పాకాల మహిపాల్‌రెడ్డి, లింగాల లక్ష్మణ్, చింతకింద శ్రీనివాస్‌గుప్తా, బండి రమేష్, హన్మండ్ల లక్ష్మారెడ్డి, ఎల శేఖర్‌బాబు, చింతలపల్లి సంజీవరెడ్డి, కల్లూరి రమేష్, మహంకాళి బాబు, పరశురాములు,తిరుపతి, ప్రవీణ్, పోచమల్లు, నగేష్, మహంకాళి శేఖర్, రాజిరెడ్డి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, మత్తుపదార్థాలపై నిఘా : ఎస్ఐ

**కోహెడ, ఆగస్టు 11, ప్రభాతవార్త :** గంజాయి ఇతర మత్తు పదార్థాల నివారణకై మండల పరిధిలోని జ్యోతిరామ్ నాయక్ తండాలో సోమవారం నార్కొటిక్స్ డాగ్స్‌తో అనుమానాస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అభిలాష్ మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని... గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. యువత తాత్కాలిక ఆనందం కోసం జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. సీపీ డాక్టర్ అనురాధ ఆదేశాలమేరకు కిరాణాషాపులతోపాటు టీ స్టాళ్లు, అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై నార్కొటిక్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు కలిగి ఉన్న అమ్మిన వెంటనే డయల్‌న 100 లేదా నార్కొటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నంబరు 1908 లేదా హుస్నాబాద్ పోలీసుకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో పోలీసు. డాగ్ స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


నార్కొటిక్స్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

# ఆరోగ్యపరిరక్షణకు పరిశుభ్రతను పాటించాలి

### ప్రతి విద్యార్థి అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి.. సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి



కస్తూర్బా పాఠశాలలో నులిపురుగుల మాత్రలు వేస్తున్న జిల్లా కలెక్టర్

**కొండపాక, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ఆరోగ్య పరిరక్షణకు అందరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను వేసి నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన శరీరంలో ఆరోగ్యవంతమైన మనస్సు ఉంటుందన్నారు. తినే ముందు, మల విసర్జన తర్వాత చేతులు సబ్బుతో పరిశుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలని, పండ్లను కూరగాయాలను కడుక్కొని తినాలన్నారు. 6 నెలలకు ఒకసారి అల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని, ఈ మాత్రలు వేసుకోవడం వల్ల ఎలాంటి దుష్పరిణామాలు ఉండవని అందరూ ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. ఈ రోజు మాత్రలు తీసుకొని వారికి ఈ నెల 18న వైద్య సిబ్బంది మాత్రలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి విద్యార్థులందరూ మాత్రలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ధన్‌రాజ్ మాట్లాడుతూ అల్బెండజోల్ మాత్రలు వేసుకోవడంవల్ల రక్తహీనత, కడుపులో నొప్పి పోషకాహార సమస్యలు, ఏకగ్రత మొదలగు ఆరోగ్య సమస్యల నుండి కాపాడుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓలు డాక్టర్ ఆనంద్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్లు రేవతి, నారాయణ, కొండపాక డాక్టర్ శ్రీధర్, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, సిహెచ్ఓ రవీందర్‌రెడ్డి, ఆరోగ్య సిబ్బంది, అశ కార్యకర్తలు, డిఈఎంఓ నవీన్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కెసిఆర్‌దే

### -బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, ఆగస్టు 11 (ప్రభాతవార్త):** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎలాంటి అవినీతి లేకుండా రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలను అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ది అని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను 43 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది సీఎం రిలీఫ్‌ఫండ్ కోసం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సహకారంతో మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ సిఎంఆర్ఎఫ్ చెక్కులను గరిష్ట మొత్తంలో మంజూరుచేయగా ప్రస్తుత కాంగ్రెస్‌ప్రభుత్వం తక్కువ డబ్బులను మంజూరు చేస్తూ కాంగ్రెస్ అంటేనే కోతల ప్రభుత్వమని అనేలా ఉందన్నారు. పేదల గురించి ఆలోచించి సిఎంఆర్ఎఫ్ నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్‌అలీ, మాజీ కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, బబ్బూరి రజిత, నాయకులు మర్కంటి కనకయ్య, గంగిశెట్టి రవీందర్, బొగ్గుల సురేష్, విష్ణువర్ధన్‌రెడ్డి, అహ్మద్, నరేష్, రిప్పల స్వామి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలింతను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**నాగల్‌గిద్ద, ఆగస్టు 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కరస్‌గుత్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందుకుంటున్న కౌసల్యబాయిని సోమవారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పరామర్శించారు. మండల పరిధిలోని శాంతినగర్‌తండా పంచాయితీ పరిధిలోని మున్యానాయక్ తండాకు చెందిన గర్భిణి స్త్రీ కౌసల్య బాయి(26) ఆదివారం భర్త వాసుదేవ్ రెండు కిలో మీటర్ల మేర ఆసుపత్రికి మోసుకుపోతుండగా మార్యమధ్యలో ప్రసవించించగా కరస్‌గుత్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సోమవారం ఆసుపత్రికి చేరుకుని కౌలస్యబాయి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పరామర్శించారు. బాలింతకు మెరుగైన వైద్యం అందించాలని ఆదసుపత్రి డాక్టర్, సిబ్బందికి మాజీ ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తన ఎమ్మెల్యే బాధ్యతలు నిర్వహిస్తున్న తరుణంలో మున్యానాక్ తండాకు బిటి రోడ్డు మంజూరు చేయించడంతోపాటు టెండర్ పనులు పూర్తయ్యాయని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు కావస్తున్నా నేటి వరకు తండాకు బిటిరోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టకపోవడం విడ్డూరంగాఉందని దుయ్యబట్టారు.

## దత్తగిరి ఆశ్రమంలో మృత్యుంజ యజ్ఞాలు

**ఝరాసంగం, ఆగస్టు 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలోని శ్రీదత్తగిరి ఆశ్రమంలో సోమవారం లోక కళ్యాణార్థం ఆశ్రమ పీఠాధిపతులు వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ (అప్పగారు), డాక్టర్ మమామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ఆధ్వర్యంలో మృత్యుంజయ హోమాలు నిర్వహించారు. ఆశ్రమంలో ఉదయం గోపూజ, గణపతి పూజ, యాగశాల ప్రవేశం, మృత్యుంజయ మమా యజ్ఞం పూజాకార్యక్రమాలు భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. పూజాలకు ఉమ్మడి జిల్లాతోపాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులుపెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, నందిని శ్రీగిరి మాత, ఆయా పార్టీల నాయకులు రామలింగారెడ్డి, హన్మంత్‌రావుపాటిల్, శ్రీనివాస్ రెడ్డి, అర్చకులు శ్రీపాదస్వామి, ఉత్సవ కమిటి సభ్యులు రమేష్‌పాటిల్, కోటా శ్రీనివాస్, నాగన్న పాటిల్, బి కృష్ణ, గొల్ల నరసింహులు, న్యాలకంటి దత్తు, బోయిని ఎల్లన్న, వైదిక పాఠశాల అర్చకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మృత్యుంజయ యజ్ఞాలు నిర్వహిస్తున్న దృశ్యం


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కావేరి యూనివర్సిటీ ఛాన్సలర్ భాస్కరరావు

## నాణ్యతాప్రమాణాలతో విద్య అందించడమే లక్ష్యం

### -కావేరి యూనివర్సిటీ ఛాన్సలర్ భాస్కరరావు

**వర్గల్, ఆగస్టు 11 (ప్రభాతవార్త):** ఉన్నత విలువలు, నాణ్యత ప్రమాణాలతో కూడిన మెరుగైన విద్యను అందించడమే లక్ష్యమని కావేరి యూనివర్సిటీ ఛాన్సలర్ భాస్కరరావు పేర్కొన్నారు. సోమవారం మండలపరిధిలోని గౌరారం శివారులోగల కావేరి యూనివర్సిటీలో ఇంజనీరింగ్ ప్రథమసంవత్సర విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వైస్ ఛాన్సలర్ ప్రవీణ్‌రావుతో కలిసి ప్రసంగించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సత్తా కనబర్చిన వారిదే చక్కటి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. అందివచ్చిన ప్రతి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అంతరించి పోతున్న మానవ విలువలను కాపాడుతూ సమాజ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. డబ్బు సంపాదన కాకుండా సేవాభావంతో ముందుకు సాగాలని, అదే సంకల్పంతో కావేరి యూనివర్సిటీ ముందుకెళ్తూ గ్రామీణ ప్రాంతాల్లోని 20 ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని ఉచిత విద్యాబోధన, భోజన సదుపాయం కల్పిస్తూ ప్రతి ఏటా రూ.6 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. వైస్ ఛాన్సలర్ ప్రవీణ్‌రావు మాట్లాడుతూ శాస్త్రవేత్త అబ్దుల్ కలాం బాటలో నడుస్తూ దినదినాభివృద్ధి చెందుతున్న సాంకేతిక నైపుణ్యం అందిపుచ్చుకొని చక్కటి ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుచుకోవడంతో పాటు పరిశ్రమలు స్థాపించే స్థాయికి ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన అధిపతులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ తిరుమలరావు, డాక్టర్ పవన్, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ ప్రతాప్‌కుమార్‌రెడ్డి, వంశీధర్, మిథున్‌చంద్, సిఐ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి నోచుకొని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం

**బెజ్జంకి, ఆగస్టు 11,ప్రభాతవార్త :**

స్థానికులతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు వైద్య సదుపాయాలను అందించేందుకు అందుబాటులో ఉండేలా బేగంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉప కేంద్రం నిర్మించి యేండ్లు గడుస్తున్నా ప్రారంభానికి మాత్రం నోచుకోక నిరుపయోగంగా దర్శనమిస్తుంది.బేగంపేట గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం గ్రామ పంచాయితీ పాత భవనంలో గల గ్రంథాలయంలో తాత్కాలికంగా నిర్వహించడంతో ఇబ్బందులు తలెత్తడంతో గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రూ.16లక్షల నిధులతో 2021 జూలై నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నిర్మాన పనులు పూర్తి కావడంతో రంగులు వేసి వదిలేశారు. ఆసుపత్రికి అవసరమగు మరగుదొడ్డు, ప్రహరి గోడ వంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. అసంపూర్తిగా నిర్మాణ పనులు వదిలివేయడంతో భవన నిర్మాణం చేపట్టి సంవత్సరాలు గడుస్తుననన ఇప్పటికి ప్రారంభానికి నోచుకోవడం లేదు. చుట్టూ పక్కల గల లక్ష్మీపూర్, గూడెం,వడ్లూరు, తలార్యానిపల్లే గ్రామాలకు బేగంపేట గ్రామం సమీపంలో ఉండడంతో పాటు బేగంపేట గ్రామంలో నివాసితుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో గ్రామాన్ని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంగా ఏర్పాటు చేశారు. ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనాన్ని ప్రారంభించకపోవడంతో మందు బాబులకు అడ్డాగా మారిందని ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని అసంపూర్తిగా నిలిచిపోయిన ఉప కేంద్రం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.


నిరుపయోగంగా ఉన్న ఆరోగ్య ఉప కేంద్ర భవనం

# చక్రధర్‌గౌడ్ వెళ్లిపోతే పార్టీకి నష్టమేమీలేదు

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ నుంచి చక్రధర్‌గౌడ్ వెళ్లిపోవడంతో పార్టీకి నష్టమేమిలేదని...పార్టీకి పట్టుకున్న దరిద్రం పోయిందని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు.జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం పార్టీ శ్రేణులతోకలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేర చరిత్ర కలిగిన చక్రధర్‌గౌడ్ నిజాయితీపరుడిలా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. పార్టీలోకి ఒంటరిగానే వచ్చి ఒంటరిగానే వెళ్లిపోయాడని.. పార్టీలో ఉన్నంత కాలం ఎవరికి న్యాయం చేశావని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హన్మంతరావుతోపాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణను విమర్శించే కనీస నైతిక హక్కు లేదని మండిపడ్డారు. అత్యంత నీచమైన నేర చరిత్ర కలిగిన చక్రధర్‌గౌడ్ ఫైటర్ కాదు పెద్ద చీటర్ అని ఆరోపించారు. చక్రధర్‌గౌడ్‌కు పార్టీలో సభ్యత్వమే లేదన్నారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తున్న మైనంపల్లి హన్మంతరావుపై మరోసారి విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోరాటం చేస్తుంటే అంతా బూటకమని వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో నాయకులు సాకి అనంద్, లక్ష్మీ, గంప మహేందర్‌రావు, ఎల్లం యాదవ్, బి.యాదగిరి, కలీం, గయాజుద్దీన్, తప్పెట శంకర్, హర్షద్‌బాబు, సంతోషా, వహాబ్, అజ్మత్, రజని, కవిత సన తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అత్తు


యూరియా కోసం నిరసన తెలుపుతున్న రైతులు

## యూరియా కోసం రైతుల నిరసన

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** హుస్నాబాద్ గ్రోమోర్ రైతు సేవా కేంద్రం ఎదుట సోమవారం రైతులు యూరియా కోసం నిరసన తెలిపారు. గంటల తరబడి క్యూలైన్‌లో నిలుచున్న యూరియాతో పాటు ఇతర ఎరువులు కొంటేనే యూరియా బస్తాలు ఇస్తామంటున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మొబైల్ ఫోన్లకు ఓటిపిలు రాక ఇబ్బందులు పడుతున్నామని మరి కొంతమంది రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరతతో ఇతర మండలాల నుంచి హుస్నాబాద్‌కు వచ్చినా ఇక్కడ సైతం ఇబ్బందులు తప్పడం లేదన్నారు. పంటలకు యూరియా వేసే సమయం దాటిపోక ముందే సరిపడా యూరియా సరఫరా చేయాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి : ఎవో

**చిన్నకోడూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు జూన్ 5లోపు కొత్త పాసుపుస్తకాలు పొందిన ప్రతి రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జయంత్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు బీమా పొందడం కోసం 18 ఏళ్ల నుంచి 59 ఏళ్లలోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. ఈనెల 13లోగా కొత్త పాస్ పుస్తకాలు పొందిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 12వ తేదీలోగా రైతుల దరఖాస్తు చేసుకోవాలి

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 11 (ప్రభాతవార్త):** ఈ సంవత్సరం జూన్ 5వ తేదీలోగా కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని గజ్వేల్ మండల వ్యవసాయాధికారి నాగరాజు తెలిపారు. సోమవారం గజ్వేల్‌లోని రైతు వేదికలో రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్, నామినీ ఆధార్‌కార్డుతో కూడిన దరఖాస్తు ఫారాన్ని రైతులు సమర్పించాలన్నారు. ఇప్పటికే పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న రైతులు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, రైతు బీమా ఎల్ఐసి ఐడి కలిగి ఉన్న రైతులు తమ వివరాల్లో ఏమైనా సవరణలు చేసుకోవాలనుకుంటే ఈ నెల 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారులను లేదా మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ


చిన్నారులకు నులిపురుగు మందులను అందిస్తున్న డాక్టర్ సాయిసింధూ

**చిన్నశంకరంపేట, ఆగస్టు 11,ప్రభాతవార్త:**మండలంలోని పలు ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలు, కళాశాలలు సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణి చేశారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఈ నివారణ మందులను పంపిణీ చేశారు. మండల వైద్యాధికారి సాయిసింధూ మాట్లాడుతూ 18 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరు నులిపురుగు నివారణ మందులను వేసుకోవాలని సూచించారు. నులిపురుగుల మందులు వేసుకొని విద్యార్థులకు ఈ నెల 18వ తేది సోమవారం మరోసారి మందులను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ హారిక, సీహెచ్‌వో యాదగిరి, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ గీతా, నాగరాణీ, రేణుక పాల్గొన్నారు.

## అల్బెండజోల్ మాత్రలతో పిల్లల్లో శారీరకాభివృద్ధి

**కొల్చారం, ఆగస్టు 11(ప్రభాతవార్త):** ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార, మానసిక, శారీరకాభివృద్ధి సమృద్ధిగా ఉంటుందని కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రమేష్ నాయక్ అన్నారు. నేషనల్ డి వార్మింగ్ డే సందర్భంగా వివిధ పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలను సిబ్బందితో కలిసి విద్యార్థులకు అందజేశారు. కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వున్న ప్రభుత్వ పాఠశాలల్లో రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలలో, కేజీబీవీ పాఠశాలలో, అంగన్‌వాడీ కేంద్రాలలో 19 సంవత్సరాల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టాబ్లెట్ వేసుకోవడంవల్ల రక్తహీనత, పోషకార లోపం, మానసిక శారీరక అభివృద్ధి మంచిగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ, శ్రీరాములు, కెజిబివి ప్రిన్సిపాల్ శ్రీమతి ధరణి, మదన్మోహన్ సూపర్‌వైజర్ మర్త,సిస్టర్స్ మజిద, కవిత, ఆశాకార్యకర్తలు, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**బెజ్జంకి, ఆగస్టు 11, ప్రభాతవార్త :** మండలంలోని గూడెం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్, మండల కేంద్రానికి చెందిన కత్తి మల్లయ్య ఇటీవల మరణించగా బాధిత కుటుంబీకులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సోమవారం పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట పార్టీ నాయకులు పాకాల మహిపాల్‌రెడ్డి, లింగాల లక్ష్మణ్, చింతకింద శ్రీనివాస్‌గుప్తా, బండి రమేష్, హన్మండ్ల లక్ష్మారెడ్డి, ఎల శేఖర్‌బాబు, చింతలపల్లి సంజీవరెడ్డి, కల్లూరి రమేష్, మహంకాళి బాబు, పరశురాములు,తిరుపతి, ప్రవీణ్, పోచమల్లు, నగేష్, మహంకాళి శేఖర్, రాజిరెడ్డి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ కుమార్‌పై దాడి సహిచరానిది

**కొండపాక, ఆగస్టు 11, ప్రభాతవార్త :** కొమ్ము విజయ్ కుమార్‌పై దాడి క్షమించరానిదని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు తూంకుంటా నర్సా రెడ్డి చర్యలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా ఉన్నాయని టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్, టూరిజం, భాషా సాంస్కృతిక శాఖ ప్రభుత్వ సలహాదారుడు దరువు ఎల్లన్న అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్‌ను అయన ఇంట్లో పరామర్శించి మాట్లాడారు. విజయ్ కుమార్‌పై జరిగిన దాడి విషయాన్ని కాంగ్రెస్ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ముమ్మాటికి బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మోజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడఉ మల్లేశం, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నరహరి, పుట్ట యేసు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు రవీందర్, నర్సింగరావు, భాను తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టాదారులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

### -ఎవో వసంతరావు

**జగదేవ్‌పూర్, ఆగస్టు 11 (ప్రభాతవార్త):**

నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు తప్పనిసరిగా రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని జగదేవ్‌పూర్ మండల వ్యవసాయాధికారి యు.వసంతరావు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని పలు రైతు వేదికల్లో రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఓ వసంతరావు మాట్లాడుతూ మండలంలోని కొత్తగా 606 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ అయ్యాయని, వీరిలో అర్హులైన రైతులందరూ ఈనెల 13వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రైతు బీమా ఎల్ఐసి ఐడి ఇదివరకు కలిగి ఉండి తమ వివరాల్లో ఏమైనా మార్పులు చేసుకోవాల్సి ఉంటే ఈనెల 12వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కొరకు ఆయా క్లస్టర్ల రైతు వేదికల్లో వ్యవసాయ విస్తరణాధికారులను లేదా మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## సరస్వతీమాత విగ్రహం ప్రారంభించిన ఎంఈఓ



సిర్గాపూర్‌లో సరస్వతీమాత విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఈఓ

**సిర్గాపూర్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన అక్షర స్వరూపిణి శ్రీసరస్వతీమాత రాతి విగ్రహాన్ని సోమవారం మండలవిద్యాధికారి నాగారం శ్రీనివాస్ మాజీ సర్పంచ్, విగ్రహందాత, ప్రముఖన్యాయవాది మనీష్‌పాటిల్‌తో కలిసి ఆవిష్కరించారు. పాఠశాలలో సరస్వతీమాత విగ్రహ ఏర్పాటుకు సహకరించిన మాజీసర్పంచ్, పూర్వవిద్యార్థులను పాఠశాలబాధ్యులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**రామచంద్రాపురం, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని రామచంద్రాపుం డివిజన్ పరిధిలోని శ్రీనివాసనగర్ కాలనీలో కొలువున్న ఐదుగుళ్ల పోచమ్మతల్లికి బోనాల ఉత్సవాలు కనులపండువగా నిర్వహించారు. ఉత్సవాలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించేలా ఆశీర్వచనాలు అందచేయాలని అమ్మవారికి వేడుకున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో నిర్వహించిన ఫలహారం బండ్ల ఊరేగింపులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, నాయకులు పరమేష్‌యాదవ్, ఐలేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చుక్కగట్టు వీరభద్రునికి శ్రావణమాస ప్రత్యేకపూజలు

**-జోగులాంబ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...**



పూజలో పాల్గొన్న బొంతపల్లి, నాయకులు, భక్తులు

**గుమ్మడిదల, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
చుక్కగట్టు వీరభద్రునికి శ్రావణమాసం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి గ్రామ జోగులాంబ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరము చుక్కగట్టు వీరభద్రునికి పత్రిపూజలు, బిల్వార్చనలు, అభిషేకం తదితర ప్రత్యేక పూజలు చేయడం బొంతపల్లి జోగులాంబ యూత్ అసోసియేషన్ ఆనవాయితీగా వస్తుంది. ఈసంవత్సరం శ్రావణమాస సోమవారం పురస్కరించుకొని యూత్ ఆధ్వర్యంలో గ్రామ ప్రముఖులను ఆహ్వానించి వనభోజనాలతో ఆతిథ్యమిచ్చారు. అత్యంత భక్తిశ్రద్ధలతో చుక్కగట్టు వీరభద్రుని దర్శించుకొనుటకు గ్రామంలోని మహిళలు మాజీ ప్రజా ప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరై మహిమాన్వితమైన వీరభద్రస్వామి పాదదర్శనం, లింగదర్శనంచ వీరన్న చెరువు గుండం దర్శించుకున్నారు.

## జిల్లాలో బిజెపి పటిష్టంగా ఎదుగుతోంది

**-విలేకరులతో బిజెపి జిల్లా నాయకులు**




విలేకరులతో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
పెయిడ్ మీడియా ఛానెల్ ప్రసారం చేసినట్లుగా జిల్లాలో భారతీయ జనతాపార్టీ వాడిపోతుందా అనే కథనాన్ని ప్రసారం చేసినట్లుగా ఎలాంటి నిజం లేదని, జిల్లాలో పార్టీ పరుగులు తీస్తోందని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పోచారం రాములు, జిల్లా ప్రధానకార్యదర్శి కొల్కూరి రాజశేఖర్‌రెడ్డి, మాణిక్‌రావు, కసిని వాసులు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని పార్టీకార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షురాలిగా చిన్నమైల్ గోదావరి అంజిరెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పార్టీ అభివృద్ధిలో పురోగతి ఉందని, గోదావరి అంజిరెడ్డి కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ శ్రేయస్సుకు చేస్తున్న కృషికి ఫలితంగా పార్టీ ముందంజలో ఉందన్న నిజం గత ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ నుంచి బిజెపి అభ్యర్థి రఘునందర్‌రావు, పట్టభద్రులు ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డిలు విజయదుందుభి మోగించడాన్ని ఉదహరించారు. గతంలో జరిగిన ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు పొందిన ఓట్లు, గోదావరి అంజిరెడ్డి బాధ్యతలు చేపట్టాక జరిగిన ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు ఓట్లు పెరగడాన్ని గుర్తు చేశారు. తప్పుడుకథనాలు ప్రసారంచేసి ప్రజలచే ఛీదరించు కోవడం ఇకనైనా చేయవద్దని పెయిడ్ చానెన్‌లకు వారు హితవు పలికారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి మందుల నాగరాజు, పట్టణ అధ్యక్షులు దోమల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు చర్మ వ్యాధులు-ఆందోళనలో రైతులు

**సిర్గాపూర్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఖాజాపూర్ గ్రామంలో రైతులు సాకుతున్న పశువులకు చర్మ వ్యాధులు సోకుతుండటంతో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. చర్మవ్యాధులకు గురైన పశువులు అస్వస్థతకు గురికావడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. దూడలకు చర్మవ్యాధి సోకిందని రైతు నజీర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఒక పశువు నుంచి మరో పశువుకు చర్మవ్యాధి సోకితే తమ పరిస్థితి ఏమిటని రైతులు విస్మయం వ్యక్తంచేస్తున్నారు. పశువైద్యాధికారులు స్పందించి పశువులకు సోకిన చర్మ వ్యాధి నివారణకు చికిత్సలు అందచేసి తమను ఆదుకోవాలని రైతులు వినతి చేస్తున్నారు.

# ఆధార్ సెంటర్‌ను తక్షణమే ఏర్పాటు చేయండి

**-గుమ్మడిదల మున్సిపాలిటీలో ఆధార్‌సెంటర్ లేక ఇబ్బందులు**




గుమ్మడిదల మున్సిపాలిటీ దృశ్యం

**గుమ్మడిదల, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండల కేంద్రంతోపాటు మున్సిపాలిటీ పరిధిలో ఆధార్ సెంటర్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తమ అవసరాల కోసం, పిల్లల చదువుల కోసం ఆధార్ తప్పనిసరి అని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ప్రజలు ఆధార్ కోసం నానాతిప్పలు పడుతున్నారు. ఆధార్ కార్డు కోసం నానా అవస్థలు పడుతూ హైదరాబాద్ వెళ్లాల్సి వస్తుంది. ఒక్క రోజుతో అయ్యేపని కాదు రోజుల తరబడి పనిపాటలు వదిలేసి తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. మున్సిపాలిటీగా గుమ్మడిదల ఏర్పాటు చేసినప్పటికీ ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయడంలో అధికారులు, పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఆధార్ సెంటర్ లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థుల చదువులు, పెన్షన్లు, గ్యాస్ సబ్సిడీలు, బ్యాంకు ఖాతా తెరిచే పని ఏ అంశానికైనా ఆధార్ అవసరం. నిత్యం పనికి వెళ్లే కార్మికులు, కూలీలు తమ రోజువారీ కూలీ పని వదిలేసి ఆధార్ సర్వీసుల కోసం రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. ఆధార్ కేంద్రం లేకుండా ప్రజలు పడుతున్న ఇబ్బందులు ప్రజల కనీస అవసరాలను అధికారులు గుర్తించి, తక్షణమే ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు కొన్ని సంవత్సరాల క్రితం గ్రామ పంచాయతీలోని ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసి కొన్ని రోజులే పరిమితం చేసి తీసేసారు. గుమ్మడిదలలో ఆధార్‌సెంటర్ ఏర్పాటు చేయాలని పలుమార్లు తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. తక్షణమే ఆధార్ ఏర్పాటు కోసం జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యను పరిష్కరించాలని పలు గ్రామాల్లోని ప్రజలు కోరుతున్నారు.

## బర్దీపూర్ ఆనందగిరి మాతకు ప్రభుత్వభూమి ఎందుకు ఇచ్చారు?



డిప్యూటీ తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న సిపిఎంకార్యదర్శి రమేష్‌గౌడ్

**మునిపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
మునిపల్లిమండలం బుదేరాలోని సర్వేనంబర్30లో ఝరాసంగంమండలం బర్దిపూర్ ఆశ్రమానికి చెందిన ఆనందగిరిమాతకు, చైతగిరిల పేర్లపై రెండు ఎకరాల చొప్పున నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని ఎందుకోసమిచ్చారని సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో సిపిఎం మునిపల్లి మండలనాయకులు రమేష్‌గౌడ్ డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ఝరాసంగం మండలానికి చెందినవారికి మునిపల్లి మండలంలో ప్రభుత్వభూములు ఇవ్వడం ఏమిటని, వారికి ఏప్రభుత్వస్కీంకింద మంజూరుచేశారు అనే వివరాలు బయటపెట్టాలని ఆయన అన్నారు. మండలంలో అనేకమంది నిరుపేదలు ఉన్నా వారికి ప్రభుత్వభూమి ఇవ్వకుండా కోట్లవిలువచేసే భూములను ఇతర మండలాలవాసులకు కట్టబెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈభూములపై జిల్లా అధికారులు సమగ్రవిచారణచేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని మండలంలోని భూమిలేని నిరుపేదలకు పంపిణీచేయాలని ఆయన డిమాండ్‌చేశారు. కాగా మండలంలోని ఇబ్రహీం పూర్‌కు చెందిన పదిమంది తమకు పించన్లు మంజూరుచేయాలని ప్రజా వాణిలో దరఖాస్తు చేసినట్టు డిప్యూటీ తహసీల్దారు ప్రదీప్ తెలిపారు.

## సాయినగర్‌కాలనీలో మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్

**-పాల్గొన్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి**



మాస్ డ్రగ్‌అడ్మినిస్ట్రేషన్‌లో పాల్గొన్న ఎమ్మెల్సీ, బిజెపి జిల్లా అధ్యక్షురాలు

**రామచంద్రాపురం, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
జాతీయ ఫైలేరియా, నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పురస్కరించుకుని రామచంద్రాపరం పట్టణంలోని సాయినగర్‌కాలనీ మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరి అంజిరెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై పలు అంశాలపై వివరించారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ఎన్‌సివిబిడిసి డాక్టర్ అమర్‌సింగ్ నాయక్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగనిర్మలా, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సునంద, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ప్రవీణ్, జిల్లా సర్వైలెన్స్ అధికారి డాక్టర్ మనోహర్‌రెడ్డి, రామచంద్రాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శశికర్, మహేశ్వర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 13 వరకు రైతుబీమా దరఖాస్తుకు గడువు

**సిర్గాపూర్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
జూన్ 5వ తారీఖు వరకు భూభారతి పోర్టల్‌లో డిజిటల్ సైన్ చేసిన పట్టాదారులు, కమిషన్ ట్రైబెల్ వెల్ఫేర్‌నుంచి అందిన ఆర్ఓఎఫ్ఆర్ పట్టా హోల్డర్లు రైతు బీమా కోసం ఈ నెల 13వ తారీఖు వరకు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి.హరికృష్ణ తెలిపారు. 18 సంవత్సరాల నుంచి 59సంవత్సరాల వయసు గల రైతులు (14-08-2007 నుంచి 14-08-1966) దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులన్నారు. రైతులు తమ ఆధార్‌కార్డు, భూమి పట్టాపాసు పుస్తకం, నామిని ఆధార్‌కార్డు, రైతు భీమా ఎన్‌రోల్‌ఎంట్ ఫామ్‌లతో రైతుబీమాకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రైతు బీమాకు దరఖాస్తు చేసుకోని రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రైతులే స్వయంగా వచ్చి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని మండల వ్యవసాయ అధికారి జి.హరికృష్ణ అన్నారు.

## బారులు తీరిన రైతులు..

**-రెన్యువల్ టోకెన్‌కు గంటల తరబడి వేచిచూస్తున్న బాధితులు**

**కంగ్టి, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
బ్యాంకులో తీసుకున్న రుణాలు రెన్యువల్‌చేసేందుకు తిప్పలు తప్పడంలేదని రైతులు ఆవేదనతో తెలిపారు. సోమవారం కంగ్టిలోని టిజిబి (తెలంగాణ గ్రామీణ బ్యాంకు) బ్రాంచ్ ఎదుట రైతులు ఉదయం సుమారు 8గంటలనుంచి బారులుతీరారు. రోజుకు 30మందికి రెన్యువల్ చేయాల్సి ఉండగా, 20 మందికి టోకెన్లు ఇచ్చారన్నారు. ఇలా ఎందుకని ప్రశ్నిస్తే స్టాఫ్ కొరత ఉందని చెబుతున్నారని రైతులు వాపోయారు. రైతు శంకర్ మాట్లాడుతూ ఇంటి దగ్గర వ్యవసాయం పనులు ఆపి ఇక్కడికి రావాల్సిన పరిస్థితి ఉందని, గత శుక్రవారం వచ్చి తిరిగి అలాగే వెళ్లిపోయామని, మళ్లీ సోమవారం దూరపు గ్రామం నుండి నడుచుకుంటూ వచ్చి లైన్‌లో నిలబడ్డామని ఆవేదన చెందారు. కొందరు పైరవీకారులు క్యూతో సంబంధం లేకుండా డైరెక్టుగా వచ్చి తమ పనులు ముగించుకుంటున్నారని, అందరికీ ఒకటేరకంగా అవకాశం ఇచ్చి రెన్యువల్‌చేయించాలని బ్యాంక్ అధికారులను కోరారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నవీన్‌ను సంప్రతించగా వారు మాట్లాడుతూ, మేము రెన్యువల్ టోకెన్‌కు ప్రత్యేకలైన్ అనేది ఏర్పాటుచేయడంలేదని, టోకెన్ అవసరం ఉన్నవాళ్లు ఎప్పుడువచ్చి క్యూపాటిస్తున్నారో తెలియదని సమాచారం ఇచ్చారు.

## ప్రజావాణిలో దరఖాస్తులు నిల్

**సిర్గాపూర్, ఆగస్టు 11, ప్రభతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని రెవిన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం వెలవెల బోయింది. మండలంలోని ప్రజలు ఏ ఒక్కరు తమ సమస్యలను పరిష్కరించాలని దరఖాస్తులు అందచేయలేదు. సోమవారం ఒక్క దరఖాస్తు కూడా రాలేదని తహసీల్దార్ హేమంత్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగరం శ్రీనివాస్, వ్యవసాయ మండల అధికారి హరికృష్ణ, ఆర్ఐ మదన్‌మోహన్, ఇరిగేషన్ ఏఈ శ్రీవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొని దరఖాస్తుల కొరకు వేచి ఉన్నప్పటికీ ఏ ఒక్కరు దరఖాస్తులు చేసుకోలేదని అన్నారు.

## టిఎంపిఎస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

**-ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు**

**జగదేవ్‌పూర్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
మంగళవారం హైదరాబాద్‌లోజరిగే టిఎంపిఎస్ ఆవిర్భావవేడుకలను విజయవంతంచేయాలని జగదేవ్‌పూర్ మండల ముదిరాజ్‌సంఘం అధ్యక్షుడు రాగుల రాజు, యూత్ అధ్యక్షుడు హేమసురేష్ అన్నారు. ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి నూతనంగా ఆవిర్భవించే టిఎంపిఎస్ సమావేశానికి పెద్దఎత్తున ముదిరాజ్‌లు తరలిరావాలన్నారు. అన్నిరంగాలలో ముదిరాజ్‌లు అభివృద్ధి సాధించాలంటే సంఘటితంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ముదిరాజ్‌లను బిసి-డి నుండి బిసి-ఏలో చేర్చేవరకు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరముందన్నారు. నేడు హైద్రాబాద్‌లో జరిగే హాలో ముదిరాజ్ ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్సీ



బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**రామచంద్రాపురం, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం పట్టణంలోని ఐదుగుళ్ల పోచమ్మతల్లి ఆలయంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని అమ్మవారికి బోనాల కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. బోనాల కార్యక్రమానికి ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరి అంజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో అమ్మవారికి ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నర్సింగ్‌గౌడ్, నాయకులు జి.మల్లేష్, కృష్ణమూర్తిచారి, వెంకట్‌రెడ్డి, వైట్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు..

**చిలిపిచెడ్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
చిలిపిచెడ్ మండలపరిధిలోని జగ్గంపేట నవభారతి పాఠశాలలో విద్యార్థులకు ఎఎన్ఎం పారమ్మ, ఆశావర్కర్ అనిత, ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్‌గౌడ్ ఉపాధ్యాయులతోకలిసి నులిపురుగులమాత్రలు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్, నిరంజన్, దేవి, గంగవేణి, శిరీష, సరోజ, భువనేశ్వరి, భవాని, షరీఫా, భవాని, లావణ్య, నాగరాణిలు ఉన్నారు.

# పరిశుభ్రత పాటిస్తే నులిపురుగుల నివారణ తథ్యం

**-ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు**



బాలికల జడ్పీపాఠశాలలో నులిపురుగుల నివారణ టాబ్లెట్‌లను వేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
పరిశుభ్రత పాటిస్తే నులిపురుగుల నివారణ తథ్యమని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలను అందించి బాలికలను ఉద్దేశించి ప్రసంగించారు. 1 నుంచి 19 ఏళ్ల వయసు వారికి ప్రతి సంవత్సరం ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తోందని గుర్తు చేశారు. స్వీట్లు, ఫాస్ట్‌ఫుడ్‌లు తీసుకోవడంతో వివిధ కారణాల మూలంగా చిన్నారుల్లో వార్మ్‌ఇన్‌ఫెక్షన్ ఏర్పడుతుందన్నారు. చిన్నారులు ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా నులిపురుగుల నివారణ కొరకై టాబ్లెట్‌లను విధిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ గాయత్రిదేవి, ఝరాసంగం, మొగుడంపల్లి మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం, సంజీవ్‌రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షులు మమియుద్దీన్, నాయకులు నామ రవికిరణ్, గణేష్, దీపక్, చంద్రయ్య, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యజమానులకు ఎస్ఐ హెచ్చరిక

**సిర్గాపూర్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
మండలంలోని బిటి రోడ్లపై కెజివీల్స్‌తో ట్రాక్టర్‌ను తిప్పితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మహేష్ హెచ్చరించారు. కెజివీల్స్‌తో ట్రాక్టర్‌ను బిటి రోడ్డుపైతిప్పితే రోడ్డు గుంతలమయంగా మారుతుందని, ప్రయాణికులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, ప్రజాధనం వృథా అవుతుందన్నారు. తమ ఇళ్ల నుంచి వ్యవసాయ పొలాలకు కెజివీల్స్‌ను తరలించాల్సి వస్తే పట్టీలు వేసుకుని రోడ్డెక్కాలని, ప్రజాధనం వృథా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ట్రాక్టర్ యజమానులపై ఉందని ఎస్ఐ మహేష్ గుర్తుచేశారు.

## పిహెచ్‌సిలో జాతీయ ఫైలేరియా దినోత్సవం



నులిపురుగునివారణకు మందులుఅందచేస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ ఫైలేరియా, నులిపురుగుల నివారణ కార్యక్రమాలను నిర్వహించారు. నులిపురుగుల నివారణకు గాను స్థానిక కార్పొరేటర్ పుష్పనగేష్ ఆసుపత్రి డాక్టర్ కల్పనతో కలసి ప్రారంభించి మందుబిళ్లలను అందచేశారు. సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. భవిష్యత్తులో ప్రజలు ఫైలేరియాకు గురికాకుండా ఉండేందుకు తగుచర్యలు తీసుకుంటున్నామన్నారు.

## నులిపురుగుల నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అవ్వాలి

**-ఎంపిడివో ఉమాదేవి, డాక్టర్ మధుకర్**



విద్యార్థులకు నులిపురుగు మందువేస్తున్న మండల విద్యాధికారి

**గుమ్మడిదల, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
జాతీయ ఫైలేరియా నులిపురుగుల నిర్మూలనలో భాగంగా గుమ్మడిదల మండల, మున్సిపాలిటీ పరిధిలోని గుమ్మడిదల, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు నివారణ మాత్రలు పంపిణీ చేయడం జరిగింది. ఆగస్టు నెల 10 వ తేదీ నుంచి 25 వ తేదీ వరకూ అర్హులైన వారికి అనగా 2 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఫైలేరియా వ్యాధి మాత్రలను మింగించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా స్థానిక ఎంపిడిఓ ఉమాదేవి, మండల విద్యాధికారి రాంబాబు, మండల వైద్యాధికారి మధుకర్, పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోనే నులిపురుగుల వ్యాధి నివారణ మందులను ప్రభుత్వం చేత పంపిణీ చేయబడుతుందని రెండు సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరు ఈ మందులను వేసుకొని జాగ్రత వహించాలని తెలిపారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే అనే ఉద్దేశం ప్రతి ఒక్కరు భావించి చేతులను శుభ్రంగా కడుక్కొని నివాస ప్రాంతాల ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. సోమవారం ఒక్క రోజే, 14 ప్రభుత్వ పాఠశాలలు, 15 ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ఈ మాత్రలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. మిగతా పాఠశాలలు కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ ఉదయ్‌కుమార్, హెచ్ఈఓ శ్రీనివాస్, భాగ్యలక్ష్మి మ్మ, శోభ, శ్రీలక్ష్మి మ్మ, వాన కుమారి, సూపర్వైజర్లు పంచాయతీ సెక్రటరీలు, ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయంలో శ్రావణమాస పూజలు

**సదాశివపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
శ్రావణమాసంలో సదాశివపేటలోని దేవాలయాలు భక్తుల పూజలతో కిటకిట లాడుతున్నాయి. సోమవారం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో తెలంగాణ మంజీరా రైతు సమైక్య అధ్యక్షుడు అనురాధ పృథ్వీరాజ్ దంపతులు, అర్చన శివకుమార్ దంపతులు ఘనంగా పూజలు జరిపారు. అభిషేక ప్రియుడైన ఆమల్లికార్జునస్వామికి పూజారి నరేష్ దంపతుల చేత పంచామృతాలతో పాటు గంధం పసుపు కుంకుమ భస్మం సువర్ణం మొదలగు వాటి చేత ఘనంగా అభిషేకం చేయించారు. ఈ ఆలయంలో శ్రావణమాసం నెలరోజులపాటు ప్రతిరోజు అభిషేకం ఉంటుందని భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆ మల్లన్న కృపకు పాత్రులుకాగలరని ఆలయపర్యవేక్షకులు గంట శివయ్య, వారి మిత్రులు తెలిపారు.

## డ్రైవర్, కండక్టర్లకు పండ్లు పంపిణీ

**నారాయణఖేడ్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ డిపోకు ప్రాంతీయ అధికారి విజయభాస్కర్ ప్రయాణికుల రద్దీ గురించి ప్రతి స్టేజి చెక్ చేసుకుంటూ నారాయణఖేడ్ రావడం జరిగింది. ఆర్‌టిసి ఎండి సజ్జనార్ ఆదేశానుసారం డ్రైవర్లు, కండక్టర్లు మూడురోజుల నుండి డబుల్‌డ్యూటీ చేస్తున్నందున అరటిపండ్లు, ఫ్రూట్ జ్యూస్ ప్రాంతీయ అధికారి చేతులమీదుగా అందజేయడం జరిగింది. రాఖీపౌర్ణమి సందర్భంగా ప్రయాణికులరద్దీని పర్యవేక్షించి, ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగినన్ని బస్సులు అరేంజ్ చేయాలని డిపో మేనేజర్ మల్లేషయ్యను ఆదేశించడం జరిగింది. మంగళపేట్ బస్టాండ్ నారాయణఖేడ్ రాజుచౌక్. కంగ్టి బస్టాండ్ సందర్శించడం జరిగింది ఆయన వెంట డిఎం మల్లేశం, అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు, డిపో సూపర్వైజర్లు, అలాగే సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, డిపో క్లర్క్ అబ్దుల్ పాషా, మార్కెటింగ్ సెల్ ఇన్చార్జి పాండు, శివ శంకర్, రాధాకృష్ణ, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాతకు గజమాలతో సన్మానం



గజమాలతో సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

**నారాయణఖేడ్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో ఆలయ నిర్మాణం నుండి సహకరించిన నారాయణి మెగా షాపింగ్ మాల్ నారాయణఖేడ్ ఓనర్స్ చిప్ప అనంత అండ్ బ్రదర్స్‌ని ఆలయకమిటీ బాధ్యులు సోమవారం గజమాలతో సత్కరించారు. శ్రావణమాసం మూడోసోమవారం ఉదయం శ్రీచంద్రమోళీశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకం, మహాహారతి, పుష్పాభిషేకం, హనుమాన్ చాలీసా, భగవద్గీత పారాయణ తదితర కార్యక్రమాల్ని చిప్ప సరిత విట్టల్ దంపతులు, ఆలయకమిటీ బాధ్యులు, భక్తుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు, శ్రీభక్తమార్కండేయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.